# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | APRIL 2023 | NO. 05


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 113 : 1-9.**

1. యెహోవాను స్తుతించుడి
యెహోవా సేవకులారా, ఆయనను స్తుతించుడి
యెహోవా నామమును స్తుతించుడి
2. ఇది మొదలుకొని యెల్లకాలము
యెహోవా నామము సన్నుతింపబడునుగాక
3. సూర్యోదయము మొదలుకొని సూర్యాస్తమయము వరకు
యెహోవా నామము స్తుతి నొందదగినది.
4. యెహోవా అన్యజనులందరియెదుట మహోన్నతుడు
ఆయన మహిమ ఆకాశ విశాలమున వ్యాపించియున్నది
5. ఉన్నతమందు ఆసీనుడైయున్న మన దేవుడైన యెహోవాను
పోలియున్నవాడెవడు?
6. ఆయన భూమ్యాకాశములను వంగిచూడ
ననుగ్రహించుచున్నాడు
7. ప్రధానులతో తన ప్రజల ప్రధానులతో వారిని
కూర్చుండబెట్టుటకై
8. ఆయన నేలనుండి దరిద్రులను లేవనెత్తువాడు
పెంట కుప్పమీదనుండి బీదలను పైకెత్తువాడు
9. ఆయన సంతులేనిదానిని ఇల్లాలుగాను
కుమాళ్ల సంతోషముగల తల్లిగాను చేయును
యెహోవాను స్తుతించుడి.

# నిజమైన ఉజ్జీవము!

## REAL REVIVAL!

**ప్రధాన సంఘమునకు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇవ్వబడిన వర్తమానము**

క్రైస్తవులలో విస్తారముగా ఉపయోగించబడు బైబిల్ వర్షన్‌ను నేను ఉపయోగించున్నాను, ఆ బైబిలునందు ఉజ్జీవము అను మాటను నేను పరిశోధించాను, అయితే నేను ఆ పదమును కనుగొనలేకపోయాను. ఉజ్జీవము అను పదమును అధ్యయనము చేయడమే ఒక గొప్ప అధ్యయనము. భారతదేశములో ఆత్మసంబంధమైన సభలను గురించి ప్రజలు మాట్లాడుకొనేటప్పుడు, సాధారణముగా చెప్పబడేది, సువార్త సభలు, ఉజ్జీవ కూటములు మరియు క్రూసేడులు అని చెప్పబడతాయి. కొన్ని దేశాలలో ఇటువంటి సభలు ఉజ్జీవముగా పిలువబడతాయి. నేడు మీతో నేను పంచుకొనబోవు వర్తమానము ఏమిటనగా ప్రభువు కడవరి వర్షమును కుమ్మరించును, ప్రభువు తీసుకొనివచ్చు పునరుద్ధరణ లేక ఆత్మసంబంధమైన ఉజ్జీవము.

ఉజ్జీవము అను పదము ల్యాటిన్ అను బాషనుండి తీసుకొనబడినది అని తెలియబడినది. ఆంగ్లములో దాని అర్థము తిరిగి లేపుట. ఏవో అనగా అర్థము ఇవ్వబడిన జీవము లేక తిరిగి పొందుకొనిన జీవితము లేక జీవమునకు వచ్చుట. దీని అర్థమేమనగా ఒక వ్యక్తి మరణపు అంచులనుండి జీవమును తిరిగి పొందుకొనుట. ఇది చనిపోయిన వ్యక్తిని తిరిగి లేపుట కాదు, అయితే కదలికలేని వ్యక్తిని ఉజ్జీవింపజేయుట. గుండెనొప్పికి ఒక వ్యక్తి గురియైనప్పుడు ఆ వ్యక్తియొక్క గుండె పనిచేయడము ఆగిపోవచ్చును. అయితే అత్యవసరమైన చికిత్స ఇవ్వడము చేత అతని గుండె తిరిగి పునరుద్ధరింపబడుతుంది. జీవమునకు తిరిగి తీసుకొనివచ్చు పద్ధతినే ఉజ్జీవము అని పిలుస్తారు.

...... తరువాయి భాగము 3 వ పేజిలో



**ప్రతిధ్వనించు పిలుపు**

## క్రిష్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)



## from your dearly beloved brother...



> …దేశముయొక్క ఉన్నతస్థలములమీద నేను నిన్నెక్కించెదను నీ తండ్రియైన యాకోబు స్వాస్థ్యమును నీ యనుభవములో ఉంచెదను.... యెషయా 58 : 14.

### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

ప్రభువునందు ప్రియులారా,

అనేకమంచి విషయములు మీకు సంభవిస్తాయి! ధైర్యముగా ఉండుము!!

ప్రపంచములోని దేశాలలో, సువార్త పని గొప్ప వేగముతో కార్యము చేయుచున్నది. సువార్త విస్తరణలో మేము ఒక్కరమే పనిచేయడము లేదు. అనేక సంఘములు మరియు అనేక క్రైస్తవ సంస్థలు వారి దేవుని సేవకులను సువార్త నిమిత్తమై పంపుచున్నారు కాబట్టి వారు ప్రజలను పాపమునుండి, రోగమునుండి మరియు పేదరికము నుండి విడుదల చేయుచున్నారు. మనము ఆసక్తితో ఈ సంస్థలు మరియు సంఘములు మరియు దేవుని సేవకుల కొరకు ప్రార్థన చేయాలి. మనము చేయదగిన సహాయమును వారికి చేయాలి. మనము సంఘ సిద్ధాంత బేధములను తీసివేసి మరియు మరచిపోయి ఒకే సైన్యముగా నిలువబడవలసియున్నది.

నెహెమ్యా బైబిల్ కళాశాలయొక్క మా పాత విద్యార్థి, పాస్టర్. జె. రాజమణి మరియు ఆయన భార్యయైన పాస్టర్ ఆర్. విమల అను వీరిద్దరు కాపరులుగా నియమించబడ్డారు మరియు పల వేర్కాడు అని పిలువబడిన స్థలములో కాపరులుగా జనవరి 26వ తేదిన నియమించబడ్డారు. కార్యక్రమము ఎంతో ఆశీర్వాదకరముగా జరిగినది. అక్కడ సంఘము కూడుకొను భవనము మరియు కాపరి నివాస స్థలము కట్టబడినది మరియు దేవునిచేత ఆశీర్వదించబడినది. భారతదేశములోని అన్ని గ్రామములలో ఉన్న సంఘములు మరియు దేవుని సేవకులందరు వృద్ధి చెందాలి మరియు లేవనెత్తబడాలి. భారతదేశములో 7 లక్షల గ్రామాలు ఉన్నాయి. సువార్త వినని వారిని మనము ఏదో విధముగా సువార్త ద్వార చేరాలి.



*Dedication of new Church*

**ప్రతిధ్వనించుపిలుపు కుటుంబము యొక్క బాధ్యత:**

ప్రజలను నాశనమునుండి విడిపించుటకు కపటము లేకుండ పనిచేయుచు వారిని సరియైన మార్గములో నడిపించుచున్న దేవుని సేవకులు ఎంతగానో శ్రమను అనుభవించుచున్నారు.



*Echo of His Call key leaders*

CHIEF EDITOR
Angeline Selvakumari Henry, M.A., M.Ed.
MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
ADMINISTRATION
Bro. N. Prakasam, M.A., General Manager
EDITORIAL BOARD
Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran
EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858
CORE LEADERS
Bro. K. Puratchivendan
Dr. Rabinder Boaz, M.S.
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah
E.mail ID
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) Media Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development



*Servant of God engaged in evangelism*

అటువంటి ప్రజల ప్రాథమిక అవసరములను మనము తీర్చవలసిన వారమైయున్నాము. అపవాది వారిమీద శారీరకముగా మరియు ఆత్మసంబంధముగా దాడిచేయుచున్నది. మీకు తెలిసిన అటువంటి దేవుని సేవకులకు మీ ధనముతో మరియు శారీరక సహాకారముతో సహాయము చేయుము. ధనవంతులైన దేవుని సేవకులు వారు ప్రారంభములో కలిగియున్న వారి పిలుపును మరియు దర్శనమును కోల్పోయారు. ఇప్పుడు వారు వారి స్వంత సౌకర్యములను అభివృద్ధిపరచుకొనుటకు మరియు స్థలములను కొనుగోలు చేయుటలో పాలుపంపులు పొందుచున్నారు. పరిచర్య పేరుమీద, వారు అవసరములేనటువంటి అతి పెద్ద కట్టడములను కట్టుచున్నారు మరియు ఇట్లు వారు వారి మార్గములలో పరధ్యానము కలిగియున్నారు. అటువంటి ప్రజలకు సహకరించడమును ఆపివేయుము మరియు దేవుని కొరకు నూతన ఆత్మలను సంపాదించుటకు కష్టపడుచున్నవారికి సహాయము చేయుము. అటువంటి దేవుని సేవకులను కనుగొని వారి ప్రయత్నములలో వారి భుజములను తట్టి బలపరచుము. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక.

కోట్లమంది ప్రజలు క్రీస్తు లేకుండ నరకమునకు వెళ్లుచున్నారని గ్రహించు దేవుని సేవకులు అనేకులున్నారు. వారిలో కొందరు క్రీస్తు రెండవ రాకడ గురించి ప్రకటించి ఆయన రెండవ రాకడ కొరకు ఏ క్షణములోనైనా ఎదురుచూచునట్లు ప్రజలను నడిపించుచున్నారు. అయితే వారు దీర్ఘ కాల ప్రణాళికలను కలిగియున్నారు మరియు కోట్ల రూపాయల ఖర్చుతో అతి పెద్ద భవనములను నిర్మించుచు అనేక ఆర్థిక ప్రణాళికలను అమలు పరచుచున్నారు. ఇది అవసరమా? ఇది కుయుక్తితో కూడినది కాదా? సంఘ నాయకులు ఈ విధముగా చేయవచ్చునా? దయచేసి దీనిని గురించి ఆలోచించి ఆత్మల రక్షణ విషయములో భారముతో పనిచేయుచున్న నిజమైన దేవుని సేవకులకు సహాయము చేయుము.

సైకిళ్లు కూడ లేని బోధకులను కనుగొనడము మరియు సరియైన పై కప్పును కూడ కలిగియుండని ప్రార్థనా స్థలములను మరియు మరుసటి పూట బోజనము కొరకు ఎదురుచూచు దేవుని సేవకులను కనుగొనడము చాలా జ్ఞానముతో కూడుకొనినది. ఇతరులచేత మోసపోకుండ మనము చాలా జాగ్రత్తగా ఉండాలి.

వారి వృత్తులనుండి వారు నేర్చుకున్న మోసపూరితమైన ప్రణాళికలను కొంతమంది ప్రజలు కొనసాగించుచున్నారు. వారు దేవుడిని మరియు ఆయన పరిచర్యను కూడ వారు అమ్ము వస్తువుల జాబితాలో ఉంచారు మరియు వారి స్వంత వ్యాపారమువలె వారు పరిచర్యను కూడ చేయుదురు. దయచేసి అటువంటి ప్రజలను గుర్తించి జ్ఞానముతో నడుచుకొనుము. మేము నిశ్చయముగా మీ కొరకు ప్రార్థన చేస్తాము.

మా నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క ప్రమాణములను ఉన్నత స్థితికి తీసుకొనిరావాలని నిర్ణయించుకున్నాము మరియు అనేకమంది దేవుని సేవకులకు తర్ఫీదును ఇచ్చి మరియు బ్యాచ్‌లర్ ఆఫ్ థియాలజీని ప్రారంభించాలని కూడ నిర్ణయించుకున్నాము. ప్రారంభము చేయుటకు, మేము బ్యాచ్‌లర్ ఆఫ్ థియాలజీ ఆన్‌లైన్ కార్యక్రమమును ప్రారంభము చేయబోవుచున్నాము. దీనిని గురించి మీ సంఘములలో మరియు మీకు తెలిసిన ప్రజలకు తెలియజేసి మా కళాశాలలో అనేకులు చేరునట్లు మీరు సహకరించాలని మేము మిమ్ములను ఎంతగానో వేడుకొనుచున్నాము. ఈ విషయములో మేము అభిప్రాయములను మరియు సలహాలను కోరుకొనుచున్నాము. మరిన్ని వివరములకై దయచేసి మమ్ములను సంప్రదించండి. ప్రభువైన యేసు మిమ్ములను దీవించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము

కీర్తిశేషులైన రెవరెండ్. యస్. దేవదాసన్ యొక్క హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్ పరిచర్య యొక్క ఫలితమే నేను. ఇక్కడ, హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్ యొక్క ఫలితముగా నేను మీకు పరిచయము చేయబడినట్లుగా మీరు ఉన్నారు. ఉజ్జీవము లేక సమర్పణ అనేది పరిశుద్ధాత్మయొక్క కార్య ఫలితము లేక ఇది పరిశుద్ధాత్మచేత జరిగినది అని మనము చెప్పగలము. పరిశుద్ధాత్మ పనిచేయు ప్రదేశములో ఉజ్జీవమును మనము కనుగొనగలము. ఇది మానవ కార్యము కాదు, అయితే ఇది ప్రభువు కార్యము. ఉజ్జీవము అనేది భక్తిహీనుల మధ్యలో ఎప్పుడు సంభవించదు.

ఉజ్జీవము అలసిపోయిన విశ్వాసులను ఉత్తేజము పొందునట్లు మరియు దేవుని దగ్గరకు మరల వచ్చునట్లు చేస్తుంది. ఇది వెనుకబడిన విశ్వాసులను తిరిగి బలపడునట్లుగా మరియు తిరిగి దేవునితో చక్కని సంబంధము కలిగియుండునట్లుగా చేస్తుంది. సమాజములో దేవుని సన్నిధిని తెలుపుటకు మరియు దేవుని రాజ్యమును గురించి అజ్ఞానమును తీసివేసుకొనుటకు ఇది సహాయము చేస్తుంది మరియు అసాధారణమైన మేల్కొలుపును తీసుకొనివస్తుంది.

ఉత్తమ ఉజ్జీవమునకు, సాధారణ ప్రార్థన చాలదు, అయితే మనము అసాధారణ కార్యమును చేయవలసియున్నది. నిజమైన ఉజ్జీవము ఆధునిక సంగీత సాధనములచేత లేక ఎక్కువ శబ్ధము చేయడము చేత లేక వినూత్న నాట్యముచేత రాదు. అది మనము మోకాళ్లను వంచడము ద్వార వస్తుంది.

చెన్నై పట్టణము అనేక సంఘములతో ఆశీర్వదించబడియున్నది. అయితే కొన్ని ప్రాంతములు సువార్త అందని ప్రాంతములుగా మిగల్చబడ్డాయి. మా ప్రధాన ప్రతిధ్వనించు పిలుపు సంఘ ప్రాంతము కూడ ఒకప్పుడు ఆ విధముగా ఉండేది. అనేకమంది దేవుని సేవకులు కలిగిన నిర్ణయము ఏమిటనగా ప్రభువు సువార్తచేత ఆ ప్రాంతము చేరదు అని. అయితే ఈ తృణీకరింపబడిన స్థలమును సువార్తచేత దర్శించు భారమును దేవుడు నాకు ఇచ్చాడు. దీనిని నెరవేర్చుటకు, ఎంతో ప్రార్థన చేసి వేచియున్నాము. తుదకు ప్రభువు ఉజ్జీవమును తీసుకొనివచ్చాడు. నాశనమువైపునకు పరుగెత్తుచున్న అనేకమంది ప్రజలు ప్రభువు సువార్తచేత దర్శించబడ్డారు.

సంఘము ఉనికిలోనికి వచ్చినది. అనేక మంది ప్రజలు తండ్రియొక్కయు, కుమారునియొక్కయు మరియు పరిశుద్ధాత్మయొక్కయు నామములో బాప్తీస్మము తీసుకొని సంఘములో చేర్చబడ్డారు.

ఈ ఉజ్జీవ కారణమున, పారగాన్ సినిమా థియేటర్, నూతన ఎల్ఫిన్‌స్టోన్ సినిమా థియేటర్, స్టార్ సినిమా థియేటర్ అను మొదలగునవి. ఇవి మా ప్రాంతమునకు సమీపముగా ఉండినవి మరియు అనేక కీడులకు మూలమైనవి అయితే ఇవి నాశనము చేయబడ్డాయి మరియు వాటి స్థలములలో, ఇతర భవనములు కట్టబడ్డాయి. చెడు అలవాట్లు, హింస కార్యక్రమములు అను వాటిలో పాలుపంపులు పొందుచు, మత్తు పదార్థములకు బానిసలుగా జీవిస్తు మరియు హేయమైన కార్యక్రమములలో నివసించు అనేకమంది ప్రజలు వారి హృదయములను మార్చుకొని, జీవముగల దేవుని హత్తుకొని, మా సంఘములో చేరి ప్రభువునకు బలమైన సాక్షులుగా జీవించుచున్నారు.

ప్రస్తుతము ఈ ఉజ్జీవము తాత్కాలికమైనదా లేక శాశ్వతమైనదా అని మనము ఆలోచించాలి? ఏ విధముగా ఇది నిలిచియుండగలదు?

ఈ లోకములో ఇటువంటి ఉజ్జీవములు అనేక దేశములలో చోటుచేసుకున్నాయి. ఉదాహరణకు, స్కాట్లాండ్ మరియు కొరియా. దైవజనుడు, జాన్‌నాక్స్ స్కాట్లాండ్ యొక్క ఉజ్జీవము కొరకు ప్రార్థించాడు. ప్రభువు గొప్ప ఉజ్జీవమును పంపించాడు. దాని ఫలితముగానే, అనేకమంది ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించారు. దేశము అభివృద్ధి చెందినది. అనేక సంఘములు కట్టబడ్డాయి. ప్రతి స్థలములో ప్రార్థన సభలు మరియు ఆత్మసంబంధమైన కార్యములు చోటుచేసుకున్నాయి. అనేకమంది యౌవన స్త్రీలు మరియు పురుషులు మారుమనస్సు పొంది ప్రభువు మందలోనికి వచ్చి వారి విలాసవంతమైన జీవితమును తిరస్కరించి ప్రపంచములోని అనేక దేశాలకు మిషనరీలుగా వెళ్లారు మరియు సువార్తను ప్రకటించారు. దీని కారణముగా, భారతదేశము మరియు ఇతర దేశాలలో అనేక సంఖ్యలో సంఘములు, పాఠశాలలు మరియు వైద్యశాలలు నిర్మించబడ్డాయి. అయితే ఈ దేశముయొక్క ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

ఇటీవలే నేను ఈ దేశమును దర్శించినప్పుడు, నేను ఆశ్చర్యపోయే విధముగా కొన్ని వార్తలు నా కొరకు ఎదురు చూచుచుండెను. ఈ రోజు క్రైస్తవ్యమును అనుసరించుచున్న ప్రజలు చాలా కొద్ది మందియే. అనేకమంది ప్రజలు యేసుక్రీస్తు లేని జీవితము జీవించుచున్నారు. అనేక ఎత్తైన ప్రార్థనా స్థలములు అన్యజనులకు అమ్మబడ్డాయి మరియు విగ్రహారాధనకొరకు ఉపయోగించబడ్డాయి, హేయమైన వ్యాపారము కొరకై వ్యాపారపు కేంద్రాలుగా మార్చబడ్డాయి, మత్తు పదార్థముల అంగళ్లుగా, నాట్య భవనాలుగా, నాట్య ప్లాట్‌ఫాములుగా, అసభ్యకరమైన సినిమా కేంద్రాలుగా మరియు వ్రాయడానికి వీలుకాని విషయాలకు కేంద్రాలుగా మార్చబడ్డాయి. దయనీయ స్థితి ఏమిటనగా ఈ ప్రార్థనా స్థలములు ఇప్పటికి సిలువ గుర్తులను కలిగియున్నాయి!

ఈ దేశములోని ఒక పెద్ద ఆడిటోరియములో ప్రజలకు దేవుని వాక్యమును అందించుటకు నేను ఒక దైవజనుని చేత ఆహ్వానించబడ్డాను. నన్ను ఆహ్వానిస్తు, అతడు నాతో చెప్పినదేమనగా, పాస్టర్, ఈ ప్రజలు యేసుక్రీస్తును లేక క్రైస్తవ్యమును ఎరుగనివారు. కాబట్టి జీవముగల దేవుడైన యేసుక్రీస్తును పరిచయము చేసే విధముగా మీరు వర్తమానమును ఇవ్వండి! ఇది వినుటకు ఎంతో కష్టముగా ఉన్నప్పటికి, నేను మన ప్రభువైన యేసుక్రీస్తును గురించి ప్రాథమిక సత్యాలను నేను ప్రకటించినప్పుడు అనేకమంది ప్రజలు ఆ దేశములో మారుమనస్సు పొంది కన్నీళ్లతో ప్రభువైన యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించుటకు ముందుకు వచ్చారు. ఇది ఆశ్చర్యకరమైన దృశ్యము!

వారు విశ్వాసములో బలహీనులు కావడానికి గల కారణము ఏమిటి? వారు వారి మొదటి ప్రేమను కోల్పోయారు. లోకసంబంధమైన విద్య, ఆర్థికపరమైన అభివృద్ధి, ఆటలతోకూడిన జీవితము, మత్తు పదార్థములకు బానిసలుకావుట అను మొదలగు కారణములు వారి మనస్సును పాడుచేశాయి మరియు ప్రార్థన జీవితమును ఒక తెలియని విషయముగా చేశాయి. వారు వారి జీవితములలో నుండి పరిశుద్ధతను కోల్పోయారు. దీనికి వ్యతిరేకముగా, ఉజ్జీవమును పొందుకొనిన కొరియా యొక్క సాక్ష్యమును చూడుము.

కొరియా ఆర్థిక, విద్య మరియు సాంస్కృతిక విషయాలలో వెనుకబడినప్పుడు, దేవుడు పాల్‌యాంగిచో అనే ఒక వ్యక్తిని లేవనెత్తాడు. దేవుడు అతని ప్రార్థనలను విన్నాడు మరియు ఒక గొప్ప ఉజ్జీవమును తీసుకొనివచ్చాడు. ఈ ఉజ్జీవ కారణమున, దేశము విస్తారముగా ఆర్థిక విషయములో మరియు విద్యలో ప్రపంచములోనే అభివృద్ధి చెందినది. దైవజనుడు మరియు దేవుని ప్రజలు ప్రార్థనకు ఎడతెగకుండ ప్రాధాన్యతను ఇచ్చారు మరియు పరిశుద్ధ జీవితమును అనుసరించారు.

...... తరువాయి భాగము 6వ పేజిలో


# नहेम्याह बाइबल कॉलेज
## रेसिडेन्शल कॉलेज, चेन्नई।

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

माध्यमः हिन्दी

*सदस्यता के लिए पंजीकृत उम्मीदवार* - ATA

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL ★ Estd-1969

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్థులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

ఏప్రిల్ 19 2023 నుండి మే 18 2023 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)



## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

ఏప్రిల్ 19 : దేవుని కృప మన ప్రార్థన భాగస్వాములు, చందా భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబముల పట్ల కనపరచబడినందుకు ఆయనను స్తుతించుడి.

ఏప్రిల్ 20 : మా ముద్రణాయంత్రములో ముద్రించబడి 16 భాషలలో ప్రచురించబడుచు మిషన్ ఫీల్డులకు పంపించబడుచున్న మా ప్రచురణలపై ఆయన ఆశీర్వాదములను బట్టి దేవుని స్తుతించుడి.

ఏప్రిల్ 21 : అస్బురీ ఉజ్జీవము ద్వార యూ.యస్.ఎ ను దేవుడు కడవరి వర్షముతో ఆశీర్వదించి నందుకు ఆయనను స్తుతించుడి.

ఏప్రిల్ 22 : మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి పరిచర్య ప్రయాణములలో దేవుని ఆశీర్వాదములను బట్టి ఆయనను స్తుతించుడి.

ఏప్రిల్ 23 : మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క 5 నిమిషముల యూట్యూబ్ వర్తమానములలో సాక్ష్యములు విస్తరించబడుచున్నాయి అందును బట్టి దేవుని స్తుతించుము.

ఏప్రిల్ 24 : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క అన్ని కార్యక్రమములను బట్టి దేవుని స్తుతించుడి.

ఏప్రిల్ 25 : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల విద్యార్థులు వారి 10వ తరగతి పరీక్షలను విజయవంతముగా పూర్తిచేసుకున్నందుకు దేవుని స్తుతించుడి.

ఏప్రిల్ 26 : అర్హతలతో కూడిన నూతన అభ్యర్థులను భర్తీ చేసే విషయములో దేవుడు మా సంస్థను ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

ఏప్రిల్ 27 : మా ఉపసంపాదకులందరు మరియు వారి కుటుంబ సభ్యులందరిని బట్టి దేవుని స్తుతించుడి.

ఏప్రిల్ 28 : మా నెహెమ్యా బైబిల్ కళాశాల నూతన బ్యాచ్‌లర్ ఆఫ్ థియాలజీని ఆన్‌లైన్ కోర్సు ద్వార ప్రారంభము చేయుటకు దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

ఏప్రిల్ 29 : మా బైబిల్ కోర్ మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులను బట్టి దేవుని స్తుతించుడి.

ఏప్రిల్ 30 : మా పరిచర్య ప్రయాణములను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

మే 01 : మా సంస్థయొక్క ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబముల కాపుదలను బట్టి దేవుని స్తుతించుడి.

మే 02 : మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకు దేవుని స్తుతించుడి.

మే 03 : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క సిల్వర్ జూబ్లీ వార్షిక దిన ఉత్సవమును దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

మే 04 : దీర్ఘకాలిక వ్యాధులతో ప్రపంచములోని వైద్యశాలలలో బాధపడుచున్న రోగులకొరకు మరియు మరణాంతకరమైన వ్యాధులతో బాధపడుచున్న వారి కొరకు ప్రార్థించుము.

మే 05 : ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ ఛానెల్‌కు నూతన సబ్‌స్క్రైబర్ల కొరకు ప్రార్థించుము.

మే 06 : మా ఉత్తర భారత దేశ మిషనరీలు మరియు వారి కుటుంబముల కొరకు ప్రార్థించుము.

మే 07 : పరిచర్యలు మరియు మిషనరీలమీద జరుగుచున్న అన్యాయపు దాడులు నిలిపివేయబడునట్లు ప్రార్థించుము.

మే 08 : మా సీనియర్ పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను అన్ని విధములైన అపాయములనుండి దేవుడు కాపాడులాగున ప్రార్థించుము.

మే 09 : మా నెహెమ్యా బైబిల్ కళాశాల కార్యక్రమము జూన్ 2023వ సంవత్సరము 3వ తేదిన నిర్వహించబడాలి అందుకొరకు ప్రార్థించుము.

మే 10 : సంఘములన్నియు ఆత్మలను రక్షించుటకు మరియు ఉజ్జీవమును పొందుకొను విషయమై ప్రార్థించుము.

మే 11 : ఇటీవల సంభవించిన భూకంపముల నష్టములనుండి సిరియా మరియు టర్కీ అను దేశాలు కోలుకొనులాగున ప్రార్థించుము.

మే 12 : మా సువార్త ముద్రణా యంత్రము మరియు దాని నిరంతర కార్యక్రమముల కొరకు ప్రార్థించుము.

మే 13 : మా పరిచర్యల ఆర్థిక అక్కఱల కొరకు ప్రార్థించుము.

మే 14 : మా నెహెమ్యా బైబిల్ కళాశాల బ్యాచ్‌లర్ ఆఫ్ థియాలజీ ఆన్‌లైన్ కోర్సులకు అర్హత కలిగిన విద్యార్థులు చేరునట్లు ప్రార్థించుము.

మే 15 : 2023- 2024వ అకాడమిక్ సంవత్సరమునకు గాను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు నూతన విద్యార్థులు ప్రవేశించునట్లు ప్రార్థించుము.

మే 16 : 2023-2024వ అకాడమిక్ సంవత్సరమునకుగాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు అర్హత కలిగిన విద్యార్థులు చేరులాగున ప్రార్థించుము.

మే 17 : మా సంస్థలోని పనివారు ఏకమనస్సుతో మరియు ఐక్యతతో పనిచేయులాగున ప్రార్థించుము.

మే 18 : మా ఉప సంపాదకులు మరియు వారి కుటుంబముల కొరకు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము..

ప్రతిదినము అన్ని సంఘములలో ప్రార్థనలు చేయబడ్డాయి. పెద్ద ప్రార్థన కేంద్రాలు నిర్మించబడ్డాయి మరియు రాత్రింబగళ్లు నిరంతరము ప్రార్థనలు లేవనెత్తబడ్డాయి. ఈ ఎడతెగని ప్రార్థనల ద్వార, ఎడతెగకుండ మధురమైన సువాసన పరలోకమునకు పంపబడినది.

దేవుని సేవకులు ఇక్కడ వారి మొదటి ప్రేమను వదలుకోలేదు, ప్రార్థన విషయములో దాహమును , వారి సమర్పణ మరియు ఉజ్జీవము యొక్క ఫలితములు అను వాటిని వదలుకోలేదు మరియు అన్ని విధముల వాటిని కాపాడుకున్నారు. దీని కారణమున కొరియా దేశము ఉన్నత దేశముగా మార్పుచెందినది. నేను దక్షిణకొరియా గురించి మాట్లాడుచున్నాను. అనేకులైన దైవజనులు ఇక్కడినుండి లేచి ప్రపంచమును తలక్రిందులు చేస్తున్నారని చెప్పుటములో అతిశయోక్తి లేదు!

కాబట్టి, బలమైన ఉజ్జీవము కుమ్మరించబడుటలో నిజమైన మారుమనస్సు మరియు ఆసక్తితోకూడిన ప్రార్థనలు అవసరము. సమర్పణ కలిగిన దేవుని ప్రజల సమూహము దేశము కొరకు ప్రార్థన చేయుట మాత్రమే కాదు ఆ ప్రార్థన ద్వార వచ్చు ఉజ్జీవమును కాపాడుకోవలసియున్నది. మనము తడబడితే, ఉజ్జీవపు అగ్ని ఆర్పివేయబడుతుంది. బలిపీఠము మీద ఉన్న అగ్ని నిరంతరము మండుచు ఉండనిమ్ము!

కాకుండ మోనవూరితమైన విషయాలు నిలిచియున్నాయి. ప్రస్తుతదిన ఉపవాస ప్రార్థనలు అద్భుత సభలుగా మార్చబడ్డాయి మరియు దేశాలకొరకు ఉజ్జీవ ప్రార్థన సభలు ధనమును వేటాడే సభలుగా మార్చబడ్డాయి. ప్రార్థన సభలకు హాజరగు ప్రజలు దేశము హింసనుండి, భ్రష్టత్వమునుండి మరియు శాపములనుండి పూర్తిగా విడుదల పొందాలని ఆసక్తితో సభలకు వస్తే ఆ సభలు పరిచర్య భాగస్వాముల సభలుగా మార్చబడుతున్నాయి.

యథార్థమైన ఆత్మసంబంధమైన ఉజ్జీవము మనము మన దేశములో కలిగియుండాలంటే, మొదట దేవుని పిల్లలు వారి జీవితములను దేవుని చిత్తమునకు సమర్పించుకొని మరియు వారి మనస్సులలో మార్పును పొంది నూతనమగుటవలన రూపాంతరము చెందాలి.

దీనికి వ్యతిరేకముగా, ఏదో ఒక నూతన కార్యమును చేస్తున్నాము అనే వేషములో, నేటి సంఘములు ప్రజలయెదుట తప్పుడు విషయాలను ఉంచుతు మరియు వారి లక్ష్యములను నెరవేర్చుకున్నట్లు వాటి జాబితాలో చేర్చుతు దానిని ఒక గొప్ప ఉజ్జీవముగా ప్రకటించుచున్నారు. ప్రజల జీవితములలో మార్పులు చోటుచేసుకొనకపోతే, వారి ప్రార్థనలు, సంగీతము మరియు నాట్యములు, అభివృద్ధికి సంబంధించిన ప్రకటనలు, ఆకర్షణీయమైన ప్లాట్‌ఫారమ్‌లు మరియు పునరుద్ధరణకు సంబంధించిన పరిచర్య ప్రణాళికలు అను మొదలగునవి వ్యర్థమగును. ఒక వ్యక్తి ప్రస్తుత దినములలో ఉంటున్నటువంటి దేవుని సేవకులను సమీపించినట్లయితే, అతడు కడుగబడని ధనాపేక్ష, గర్వము, దుర్వాసన వెదజల్లు వారి అంతరంగపు స్వార్థము అను మొదలగువాటిని చదువగలడు. కొంతమంది దేవుని రాజ్య విస్తరణను ప్రక్కన పెట్టి క్రింది విధముగా చెప్పుదురు, నా సంఘము, నా పరిచర్య, నా మిషనరీలు, నా తోట, నా గోపురము మొదలగునవి. ఈ వైఖరి వారిలోనుండి వెళ్లాలి ప్రభువు మనలను ఏ విధముగా ఉండాలని చూచుచున్నాడో ఆ విధముగా మనము ఉండాలి. ఒక దైవ సేవకుడు మరొక దైవ సేవకుడిని పరిచర్య పేరుతో దర్శించి ఏదో ఒకటి స్వార్థముతో తీసుకోవాలి అనే ఆలోచన ఉన్నట్లయితే ఆ సమావేశము ఒకవైపు వ్యాపారపు సమావేశముగా మార్పుచెందుతుంది.

...... తరువాయి భాగము 9 వ పేజిలో

## యథార్థమైన ఉజ్జీవము యొక్క రెండు వైపులు!

1. దేవుని ప్రజలమధ్యలో జీవముతో కూడిన ఉజ్జీవము
2. దేవుని సన్నిధిని పునరుద్ధరించుట

### 1. దేవుని ప్రజలమధ్యలో జీవముతో కూడిన ఉజ్జీవము

ఆసక్తితో కూడిన ప్రార్థన అసాధారణమైన ఉజ్జీవమును తీసుకొనివస్తుంది. సెయింట్ పాల్ ప్రజలను క్రింది విధముగా హెచ్చరించాడు, కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవుని అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను.......మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి రోమీయులకు..... 12.1,2. ప్రస్తుత దినములలో సంఘములు మరియు క్రైస్తవ సంస్థలలో అపొస్తలుల ఆత్మసంబంధమైన అనుభవములు


## నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

REACHING NATIONS

మీడియమ్: తమిళ్

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము**

**డిప్లమ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము : 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు : ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది
3. ప్రతిధ్వనించు పిలుపు : మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( రెండు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు : ఇంగ్లీషు మరియు తమిళము
6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
7. శిక్షణ కార్యక్రమములు
8. క్రూసేడులు
9. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
10. సువార్త ముద్రణా యంత్రము : ప్రచురణలు
11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల : గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
12. సండేస్కూల్స్ : ఆదివారము ఉదయము 8:30 నుండి సాయంకాలము 4 వరకు
13. తమిళ కార్యక్రమములు : ఆదివారము ఉదయము 8 నుండి 10 వరకు
14. హిందీ కార్యక్రమములు : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
15. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
17. పాస్టర్ల కౌన్సిలింగ్ : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
18. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
19. వారపు మధ్యలో బైబిల్ అధ్యయనము : బుధవారము సాయంకాలము 6:30 గంటలకు
20. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
21. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

The Chairman, Nehemiah Bible College,
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)


## ప్రతిధ్వనించు పిలుపు యొక్క ముద్రణాయంత్రము!

## THE PRINTING PRESS OF ECHO OF HIS CALL!

1969-1971 సంవత్సరముల కాలములో, నేను యౌవనుడిగా ఉన్నప్పుడు, కీర్తిశేషులైన పాస్టర్. యస్. దేవదాసన్ అనే దేవుని సేవకుని దగ్గర పనిచేశాను. నేను ఒక జూనియర్ వ్యక్తిగా అతని మాసపత్రికయైన హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్ అను కార్యాలయములో మరియు అతని యొక్క ముద్రణాయంత్రములో పనిచేశాను.

ఈ పాస్టరుగారు ప్రభువు పరిచర్యలో ఉన్నటువంటి శ్రమలు మరియు మేలులను గురించి బోధించాడు. అంతేకాకుండ ప్రభువును సేవించు పద్ధతులను గురించి కూడ బోధించాడు. అంతేకాకుండ అధికార మరియు పరిపాలన పనులను గురించి కూడ బోధించాడు. నేను వారి ఆడిటర్యైన శ్రీ. వేదామణి క్రింద కూడ అకౌంటింగ్ నేర్చుకొనడములో శిక్షణను తీసుకున్నాను.

ఆ సమయములో మా పాస్టర్గారు ఒక నూతన ముద్రణాయంత్రమును కొనుక్కొని వచ్చారు. అక్కడ ముద్రణాయంత్రములో శ్రీ రాజ్ అను ఒకే ఒక్కడు మెకానిక్గా ఉండేవాడు. అది పాత మోడల్కు సంబంధించిన యంత్రము అది చేతితో నియంత్రించబడేది. మనము ఒకసారి హ్యాండిల్ను త్రిప్పినట్లయితే, ఒక కాగితమును మాత్రమే ముద్రించగలము. నేను కష్టమైనప్పటికి చాలా సంతోషముగా ఆ హ్యాండిల్ను త్రిప్పుచు




Manual Printing Machine

ఉండేవాడిని. సంపూర్ణ మాసపత్రికను ముద్రించుటకు నేను 50,000 సార్లు త్రిప్పవలసియుండేది. నేను హ్యాండిల్ను త్రిప్పు ప్రతి సమయములో దేవుని స్తుతించుడి అని చెప్పేవాడిని. ఇట్లు నేను 50,000 సార్లు దేవుని స్తుతించుడి అని చెప్పేవాడిని. నేను ఆ విధముగా చేయటము పాస్టరుగారు చూస్తు ప్రోత్సహించబడ్డాడు.

అతడు నూతన జీవము అను మాసపత్రిక కార్యాలయమునకు కూడ నన్ను తీసుకొనిపోయాడు, అది Palayamkottai అను ప్రదేశములో ఉన్నది మరియు ఆ ముద్రణాయంత్రములో ఆ మాసపత్రిక ఏ విధముగా ముద్రించబడినదో నాకు చూపించాడు. నేను ఆ పాత ముద్రణాయంత్రమును చూచాను మరియు ప్రజలు కూర్చొని పత్రికలను మడవడమును కూడ చూచాను. వారు ఆ పత్రికలను కట్టలుగా కట్టి వాటిని తపాల కార్యాలయమునకు తీసుకొనివెళ్లేవారు. నేను వారు ఆ పనిని చేయుటను చూచి అటువంటి పరిచర్యను చేయాలనే కోరికను పెంచుకున్నాను. ఆ సమయము నుండి, సువార్త ముద్రణా యంత్రమును కలిగియుండాలి అనే ఆలోచన నా హృదయములో ప్రారంభమయినది. నేను దీని విషయమై అనేకమందిని కలిసి వివరాలు సేకరించాను.


ఒకసారి, వరుసగా 100 ఆఫ్సెట్ ముద్రణాయంత్రములు ఉంచబడిన చోటును దర్శించుటకు నాకు అవకాశము వచ్చినది. ఇది దేవుని సేవకునికి సంబంధించినది. నేను ఆ యంత్రము యొక్క ధరను గురించి విచారణ చేశాను. అతడు నాతో, ఇది కేవలము ధనవంతులు మాత్రమే కొనుగోలు చేయగలరు, నీవు దీనిని కొనుగోలు చేయలేవు అని చెప్పాడు! ఒకరు దీనిని నీకు ఉచితముగా ఇచ్చినను, నీవు దానిని నిర్వహించుటకు శక్తిలేనివాడవు. నేను దానిని విని ఎంతగానో బాధపడ్డాను. నేను నేరుగా నా స్థలమునకు వెళ్లి మోకరించి దేవునికి జరిగిన సంభాషణను గురించి చెప్పాను.

ప్రభువు నా ప్రార్థన విన్నాడు. దేవుడు నాకు ఒక పాత ముద్రణాయంత్రమును ఇచ్చాడు. అదే రకమునకు చెందిన యంత్రము దక్షిణాఫ్రికాలోని Bloemfontein అని పిలువబడు ప్రదేశములో ఉన్న వస్తుప్రదర్శన శాలలో




మాత్రమే కనుగొనబడుతుంది. దేవుడు నాకు ఇచ్చిన ఆ యంత్రము ప్రాచీన యంత్రమునకు సంభదించినది. ఇది చెన్నైలోని Washermenpet కు చెందిన సహోదరుడు సుందరమ్తో ఉండేది. అతను దానిని ఉపయోగించలేని స్థితిలో ఉన్న కారణముగా దానిని నాకు అతి తక్కువ ధరకు ఇచ్చాడు.

తరువాత, దేవుడు నా సువార్త ముద్రణాయంత్రమును మెరుగుపరచుకోవడానికి నాకు సహాయమును చేశాడు. నేడు, దేవుడు నాకు ఆటోమ్యాటిక్ ఆఫ్సెట్ ముద్రణాయంత్రమును అనుగ్రహించాడు దానితో మేము 16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికలను ముద్రించగలము.



*Present Automatic offset Printing Machine*

మేము అనేక భాషలలో అనేక ఆత్మసంబంధమైన పుస్తకములను ముద్రించి దేవుని కృపచేత, వాటిని మేము ప్రపంచమంతట ఉచితముగా పంపిణీ చేయుచున్నాము!

ఈ స్థాయిని చేరుకోవడానికి, నేను అనేక కష్టములను ఎదుర్కొనవలసియుండెను. ప్రియమైన స్నేహితుడా! మీరు కూడ కష్టమైన మార్గముల ద్వారా వెళుచున్నారా? ప్రభువు నీకు ఇచ్చిన పరిచర్యను చేయుటకు ఆయన నీకు సహాయమును చేయును. మీరు అధైర్యపడరు.

... దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు. 1 కొరింథీ... 2 : 9.

6వ పేజి తరువాయి భాగము

## ౨. దేవుని సన్నిధియొక్క పునరుద్ధరణ

గడచిన 30 సంవత్సరములలో అనేక సంఖ్యలో దేవుని సేవకులు లేవనెత్తబడ్డారు. కాబట్టి అనేక సంఖ్యలో పరిచర్యలు కూడ అభివృద్ధి చెందాయి. అయితే మంచి ఉద్దేశములను అభివృద్ధి పరచుకొనుటకు బదులుగా, తికమక మరియు చెడు ఆలోచనలు అభివృద్ధి చెందుతున్నాయి! సంఘములలో మరియు సంస్థలలో అనేక సంవత్సరములుగా ఒక ప్రత్యేక విషయమై ప్రార్థించుటకు వచ్చు వారు కలరు. ఆత్మసంబంధమైన సంతృప్తి లేకుండ కొంత మంది ఒక సంఘమునుండి మరొక సంఘము నకు తిరుగుచు ఉన్నారు! ప్రపంచ రాజకీయాలను మార్చుటకు చాలినంత శక్తి కలిగిన సంఘములు వాటి ఎదుట భయపడుచున్నాయి!

దేవుని సేవకుల శక్తివంతమైన ప్రసంగము ప్రజల జీవితములలో మార్పులు తీసుకొని రావాలి మరియు సాతాను భయపడుతు వెళ్లాలి, ఇది దేవుని చిత్తము. అయితే ఈ విధమైన పరిస్థితి తీసివేయబడినది మరియు పరిచర్య దేవుని చిత్తానికి వ్యతిరేకముగా మార్చబడినది. ఎందుకు? దేవుడు తన సన్నిధిని తీసివేశాడు అనేది వాస్తవమై యున్నది.

కాబట్టి, మనము దేవుని సన్నిధిని ఎక్కడ పోగొట్టుకున్నామో పరీక్షించుకొనవలసిన అవసరత ఉన్నది మరియు ఏ పరిస్థితుల వలన అపొస్తలుల అభిషేకము మననుండి తీసివేయబడినది. ప్రార్థన ఆత్మ మరియు విజ్ఞాపన ఆత్మ మన సంఘములలో మరియు కుటుంబములలో కుమ్మరించబడాలి. ఎప్పుడైతే ఇది కుమ్మరించబడుతుందో, ప్రజలు ఉజ్జీవము కొరకు కేకలు వేయుదురు. నశించిపోవుచున్న ఆత్మలపట్ల భారము పెరిగి దానికొరకు ఎటువంటి త్యాగమును చేయుటకైనను ముందుకు వస్తారు.

మనము ఉజ్జీవమునకు సాక్ష్యులుగా ఉండు సమయము ఇది. ఇందుకోసమే దేవుడు మనలను ఈ లోకములో సజీవులనుగా ఉంచాడు. మృతక్రియలను పారవేయుము మరియు స్వార్థ క్రియలను విడిచిపెట్టి ప్రభువు దగ్గరకు వచ్చి మరియు భారముతో ఉజ్జీవము యొక్క గొప్ప కోతకొరకు ప్రార్థనచేయుము. మీ పాదములు దేవుని పనికొరకు పనిచేయుటకు ప్రత్యేకపరచుము. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

**********

**కీర్తనలు 121 : 7,8**

ఏ అపాయమును రాకుండ యెహోవా నిన్ను కాపాడును ఆయన నీ ప్రాణమును కాపాడును ఇది మొదలుకొని నిరంతరము నీ రాకపోకల యందు యెహోవా నిన్ను కాపాడును.

## ప్రత్యేక ప్రార్థన మనవులు:

1. ప్రతిధ్వనించుపిలుపుచేత ఎదుర్కొనబడుచున్న ఆర్థిక ఇబ్బందులు మార్చబడునట్లు ప్రార్థించుము.
2. ప్రభువును సేవించుటకు దేవుడు ప్రజలకు దర్శనమును ఇచ్చులాగున ప్రార్థించుము. మేము మా చెన్నై కార్యాలయములో, గ్రామ ఉన్నత పాఠశాలలో, మా బైబిల్ కళాశాలలో, సువార్త ముద్రణాయంత్రములో, సంఘములు మరియు మా మిషన్ ఫీల్డులలో సమర్పణ కలిగిన పనివారు ఉండులాగున ప్రార్థించుము.
3. దేవుని పరిచర్యకు ఆటంకము కలుగజేయు ప్రజలందరు మార్పు పొందునట్లు ప్రార్థించుము.
4. సకల సౌకర్యములను అనుభవించుచున్న కాపరులు కేవలము వారి స్వంత అభివృద్ధిని గురించి మాత్రమే ఆలోచన చేయక ఏ ప్రదేశములోనైతే సంఘములు లేవో మరియు ప్రార్థనా భవనములు లేవో అక్కడ సంఘములు స్థాపించబడి భవనములు నిర్మించబడుటకు వారి డబ్బును ఉపయోగించులాగున ప్రార్థించుము. ఒక దైవజనుడు ఈ విధముగా చెప్పాడు. అనేకమంది గొప్ప దైవజనుల చేతిలో వాడబడకుండ ఉన్నటువంటి ధనము విడుదల పొందినట్లయితే భారతదేశములో సంఘములు లేని గ్రామములలో ఒకటి లేక ఎక్కువ సంఘములు స్థాపించబడి అవి కూడుకొనడానికి కావలసిన భవనములు నిర్మించబడగలవు. దయచేసి దీనిని మీ మనస్సులో ఉంచుకొని దీని కొరకు ప్రార్థించవలసినదిగా మనవిచేయుచున్నాను.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **S. Sam Selva Raj** |
| A/C No. | : | **1023 2934 679** |
| IFSC | : | **SBIN 00 00 249** |
| SWIFT CODE | : | **SBI NIN BB 455** |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | **Anna Salai, Chennai-6** |
| Name | : | **Echo of His Call** |
| A/C No. | : | **6038 0502 2319** |
| IFSC | : | **ICIC 000 6038** |

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **Echo of His Call Educational Trust** |
| A/C No. | : | **1023 2923 805** |
| IFSC | : | **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-    జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th APRIL, 2023
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**